విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 23,సెప్టెంబర్ 2023

మున్సిపల్ కార్మికులను మోసం చేసిన సీఎం జగన్

ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం :మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఎఐటియుసి అనుబంధం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఉపప్రధాన కార్యదర్శి మల్లికార్జున ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ముందుగా కార్పోరేషన్ కార్యలయం ప్రధాన గేటును మూసివేసి కార్మికులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయ ఎస్సికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు దాటుతున్నా మున్సిపల్ కార్మికుల స్థితిగతులు ఏమాత్రం గడిచిన పట్టించుకోవడం లేదని ఏకరువు పెట్టారు.దాదాపు ఏడేళ్ళ ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసేవిధంగా రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయిస్తే కనీసం 10 వేల 4 వందల మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు.మొత్తంగా 35 వేల మంది మున్సిపల్ కార్మికులకు ద్రోహం చేశారని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయా యని ఒక కుటుంబం జీవించాలంటే నెల సరి 26 వేల రూపాయలు అవసరమంటూ ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు.రాష్ట్రంలో చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాలతో పాటు పారశుద్ధ్య కార్మికులకు నెలసరి వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు,వాచ్మెన్లకు కేవలం నెలకు 4 వేల రూపాయలు వేతనం ఇస్తూ గొడ్డుచాకిరి చేయిస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. వారందరినీ ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. నగరపాలక సంస్థలో 20 ఏళ్ళుగా పనిచేస్తున్నా ఇప్పటి వరకు ఈఎస్ఐ కార్డులు లేకపోవడం పాలకవర్గానికే అవమానం అన్నారు. ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇంజనీరింగ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 2011వ సంవత్సరం పిఎఫ్‌ను వెంటనే జమచేయాలన్నారు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు.లేని పక్షంలో దశలవారీగా ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, నాగేంద్రబాబు, తిరుమలయ్య, శివకృష్ణ, నాగభూషణ, ఎర్రప్ప, ప్రసాద్, నాయుడు, హసేన్, దేవమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సమస్యలు తీర్చకుంటే సమస్యలపై ఉద్యమిస్తాం : సీపీఐ

సీపీఐ కౌన్సిలర్ బోయలక్ష్మి...

విశాలాంధ్ర - గుంతకల్లు : వైసీపీ ప్రభుత్వాన్ని ఢీకొని గుంతకల్లులో కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలిచినందుకు ప్రభుత్వం సిపిఐ వార్డు సమస్యలు పట్టించుకోవడమే మానేశారని పేదల పార్టీ అంటేనే మున్సిపల్ అధికారులకు చేర్మాన్ లు చులకన చూస్తున్నారని సిపిఐ 26 వార్డు కౌన్సిలర్ బోయలక్ష్మి మండిపడ్డారు. శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వార్డు సమస్యలపై బోయలక్ష్మి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బోయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొందినందుకు వార్డు సమస్యలే పట్టించుకోవడం మర్చిపోయారన్నారు. వార్డులో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రధానమైన సమస్యలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని బోయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటియు కాలనీలో మౌలిక సదుపాయాల విషయానికొస్తే రోడ్లు, పవర్ బోర్లు, త్రాగునీటి సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా రామ్ రెడ్డి కాలనీ లో కిలోమీటర్ల పొడవు ఉండటం వలన త్రాగునీరు చివరి దాకా వెళ్లటం లేదన్నారు. ఆ కాలనీకి ఇంకా పైప్లైన్ వేసి రెండు భాగాలుగా చేసి త్రాగునీరు అందించాలని కోరారు. ప్రస్తుతం ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ట్యాంకర్ ద్వారా నీరు అందించాలని మున్సిపాల్ కమిషనర్ ని కోరారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ 40 సంవత్సరాల క్రిందట ఏర్పడిందన్నారు. వివేకానంద పార్క్ ఆర్టీవో ఆఫీస్ దగ్గర ఒక డ్రైనేజ్ కూడా లేదన్నారు. సరైన మౌలిక సదుపాయాలు లేవని రోడ్లు డ్రైనేజీలు కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కాలినీలో నివసిస్తున్న పేదలకు ఇంటి స్థలాలు అస్సైన్ చేయించాలని విజ్ఞప్తి చేశారు.

మిద్దె కూలి...తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని ఆనందరావుపేట గ్రామంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మరోపక్క పిడుగుల శబ్దానికి అప్పా నరసింహుడు కుటుంబం నివశిస్తున్న ఇండ్లు పూర్తిగా కుప్పకూలి పోయింది . ఇంటిలోని సామాగ్రి అంతా మట్టిపాలైంది. కుటుంబ సభ్యులు అంతా ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో దాదాపుగా ఓకటిన్నర లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. నిత్యవసర సరుకులు, బియ్యం,బేడలు, వంట వస్తువులు, పూర్తిగా తడిసిపోయని, కట్టుబట్టలు కూడామట్టిలోకూరుకుపోయాయని, ఉండడానికి ఇల్లు లేక నిరాశ్రయులైనట్లు తెలిపారు, ప్రభుత్వ అధికారులుతక్షణ సహాయం చేసి తమ కుటుంబాన్ని అన్ని విదాలా ఆదుకోవాలని కోరుతున్నారు.

నిబంధనలకు అతిక్రమిస్తే సీజ్ చెయ్యాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న నారాయణ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. శుక్రవారం నారాయణ స్కూల్ దగ్గర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంత రాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా తుంగలో తొక్కుతూ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు ముందస్తుగా అడ్మిషన్లు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు మరియు విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను ఆధారాలతో పట్టించినా కూడా కళ్యాణదుర్గం ఎంఈఓ మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు నోటీసులకు మాత్రమే పరిమితమయ్యారన్నారు . ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.... ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా పనిచేస్తున్న కళ్యాణదుర్గం ఎంఈఓ నీ తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాష్, తాలూకా ప్రధాన కార్యదర్శి సాయికుమార్ ,ఉపాధ్యక్షుడు సిద్దు, సుదీప్, శివ, ప్రకాష్, సహాయ కార్యదర్శి మధు, ప్రణీత్ ,నిఖిల్, నోవా, పట్టణ నాయకులు రాఘవేంద్ర, పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా పైపులైన్ ఏర్పాటు...

విశాలాంధ్ర-తాడిపత్రి: మండల పరిధిలోని భోగసముద్రం గ్రామం సచివాలయ సమీప కాలనీలోని కొంతమంది ప్రజలు పంచాయతీ, దేవాలయ అనుమతులు లేకుండా, దేవుని మాన్యం భూమిలో నిబంధనలకు విరుద్ధంగా మురుగునీటి పైపు లైను ఏర్పాటు చేసినట్లు పలువురు ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. గతంలో కొంతమంది మురుగునీటి పైపు లైను ఏర్పాటు చేసుకుంటుంటే కొంత మంది వ్యక్తులు అడ్డగించారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రెటరీ కి విన్నవించినప్పటికీ ఆయన ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కానీ ఇప్పుడు యదేచ్ఛగా పంచాయతీ అనుమతి లేకుండా దేవుని మాన్యం భూమిలో కొంతమంది వ్యక్తులు మురికినీటి పైపు లైను ఏర్పాట్లు చేస్తూ ఉంటే పంచాయతీ అధికారి, దేవుని మాన్యంకు సంబంధిం చిన దేవాదాయాధికారి పట్టించుకోక పోవడంలో అంతర్యేయమని, ఏవైనా ముడుపులు ముట్టాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రెటరీ సలీంను వివరణ కోరగా ఈ విషయం తనకు తెలియదని కాలనీలోని ప్రజలు కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. తాను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని బదులిచ్చారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారి ఈవో సుబ్రహ్మణ్యం వివరణ కోరగా తనకు సమాచారం తెలియదని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని సమాధానం చెప్పారు.

పరిపాలించడం చేతకాకనే ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు

విశాలాంధ్ర -యాడికి : పరిపాలించడం చేతకాగానే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారంటూ టీడీపీ నాయకులు అన్నారు.శుక్రవారం యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ నిరాహారదీక్షకు సంఘీభావంగా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు , జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాములు ఓబిరెడ్డి మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు సిపిఐ నాయకులు బండారు రాఘవ,గరిడీ శివన్న బాలన్న టిడిపి నాయకులు మాదాల అనిల్, పరిమి చరణ్, గండికోట లక్ష్మణ్ నాగ శేఖర్, మధురాజు, మదమంచి శివ,తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి జనసేన యాడికి మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ జనసేన నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం :బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను త్వరిత గతిన చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి రివ్యూ కమిటీ (డిఎల్ఆర్సి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లతో పరిశ్రమలు, వ్యవసాయం, డీఆర్డీఏ, మెప్మా తదితర శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఆయా పథకాల కింద కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి రుణాలు విరివిగా మంజూరు చేయాలన్నారు. స్టాండప్ ఇండియా,జగనన్న బడుగు వికాసం కింద విరివిగా ప్రచారం కల్పించాలని, ప్రతి మండలంలో క్యాంపెయిన్ చేపట్టాలని, బ్యాంకర్లతో మాట్లాడి వచ్చిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి వాటిని మానిటర్ చేసి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ముద్ర యోజన కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో జూన్ నెలాఖరు వరకు 17,821 మంది అకౌంట్ దారులకు 233.98 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయగా, మరింత మంది లబ్ధిదారులకు రుణాలు అందించేలా చూడాలని, ఇప్పటివరకు రుణాలు అందించని బ్యాంకులు అర్హులైన వారికి మంజూరులు చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి విద్యా రణాలు కూడా ఇవ్వాలని, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు పంట రుణాలు, ఇతర రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన కింద కేటాయించిన లక్ష్యాలను ఇప్పటికే పూర్తిగా చేరుకోగా, పీఎం సురక్ష బీమా యోజన కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు బీమా కవరేజ్ చేయాలన్నారు. డీఆర్డీఎ, మెప్మా పరిధిలో మహిళా సంఘాలతో నిర్వహించే సమావేశాల్లో ఈ విషయమై సభ్యులకు తెలియజేయాలని,ప్రత్యేక డ్రైవ్ పెట్టి అవగాహన కల్పించాలని,20 రూపాయలు కట్టి బీమా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళా సంఘాల సభ్యులకు వివరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్డిఎం ఎస్.అనిల్ కుమార్, ఎల్డిఎం సత్యరాజ్, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఫిషరీష్ డిడి శాంతి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు శ్రీకాంత్, లోకేష్, బాబు నాయక్, అమర్నాథ్, తామేష్ సంపత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

ఉపాధి బిల్లుల చెల్లింపులో చోద్యం చూస్తున్న అధికారులు

ఆరు నెలలు అవుతున్నా కూలీలకు ఉపాధి బిల్లులు చెల్లించని సిబ్బంది...

విశాలాంధ్ర-శింగనమల : మండల వ్యాప్తంగా సామాజిక తనిఖీ వారు తూతూమంత్రంగా తనిఖీలు చేసిననూ అధికారులునాయకుల ఒత్తిడి వల్ల అవినీతిని బయటపెట్టలేక పోయారని, సామాజిక తనిఖీ ఖర్చు అధికమైనను అవినీతిని బయట పెట్టకపోవడం చర్చలకు దారితీస్తోందని కూలీలను బలి పశువులను చేస్తూ క్షేత్ర సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్లు జేబులు నింపుకొని కూలీల కడుపులు కొడుతున్నారని, దీన్ని గమనించలేక సామాజిక తనిఖీ బృందం,అధికారులు,నాయకుల, ఒత్తిడికి తలోగ్గినారని అవినీతిని బయట పెట్టడంలో వైఫల్యం చెందారని, ఇలాంటి పరిస్థితుల్లో కూలీలకు న్యాయం జరగదని ఉపాధి కూలీల సొమ్ముతో భారీ వ్యయం సామాజిక తనిఖీల బృందాలకు చెల్లిస్తున్నారని, అవినీతిని బయట పెట్టలేని సామాజిక తనిఖీలు ఎందుకని కూలీలు వాపోతున్నారు., ఉపాధి కూలీలు పనులు చేసి ఐదారు నెలలు అవుతున్నా కూడా ఇంతవరకు ఉపాధి బిల్లులు చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యం వహించడం హాస్యాస్పదంగా మారిందని, పనిచేసిన కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పనిచేసిన కూలీల బిల్లులు రాలేదని సామాజిక తనిఖీ చేసినప్పుడు బట్టబయలు కాలేదా? అని ప్రశ్నించారు, కొంతమంది మేట్లు ఉపాధి పని చేయకపోయిననూ క్షేత్ర సహాయకులు మరియు టెక్నికల్ అసిస్టెంట్ల జోబులునించితే తగినంత కూలి వేస్తారని, డబ్బులు ఇవ్వని వారికి కూలి వేయలేదని ఈ విషయమై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిననూ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్ల పైఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటోనని ప్రజల చర్చించుకుంటున్నారు. కూలీలకు బిల్లు రాని విషయమై సామాజిక తనిఖీ వారు గుర్తించకపోవడం సోచనీయమని, సామాజిక తనిఖీ అధికారులు ఎంత మాత్రం తనిఖీ చేశారన్నది బట్టబయలవుతు న్నదని, దీన్ని అధికారులుగమనించలేకపోయారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

విభజన చట్టాన్ని సక్రమంగా అమలు చెయ్యాలి

విశాలాంధ్ర - రాయదుర్గం : రాష్ట్ర విభజన చట్టాన్ని సక్రమంగా చేపట్టాలి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైసిపిఐ నిరంతర పోరాటాలు చేస్తామని శుక్రవారం సిపిఐ కార్యాలయంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శి ఎం.నాగార్జున మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేయకపోగా తీరని ద్రోహం చేశారంటూ మండిపడ్డారు. రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన మాటలు గాలికి వదిలేసారు అన్నారు. రాష్ట్ర విభజన చట్టాలు అమలుకు నోచుకోని పరిస్థితి ఉత్తరాంధ్రలో గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపనకే పరిమితి. పోలవరం నిర్మాణం పూర్తికాని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ప్రధానమైన అతిపెద్ద కర్మాగారం విశాఖ ఉక్కు కర్మాగారం అమ్మివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. 1400 ఎకరాలు స్టీల్ ప్లాంట్ భూమిని ఇప్పటికే గంగవరం పోర్టుకు అప్పగించారు కేంద్ర ప్రభుత్వ విధానాలతో అభివృద్ధికి నోచుకోని పరిస్థితి ప్రస్తుతం ప్రైవేటు పరంగా చేయడానికి పణంగా పెట్టుకుంది కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలని కేంద్రాన్ని సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి నాగార్జున,సహాయ కార్యదర్శి గురుస్వామి. సిపిఐ బొమ్మనహల్ మండలం. ఇన్చార్జి నరసింహులు. ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి. నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

ఎల్ కె జీ విద్యార్థి మృతి...పుట్టినరోజే అనంత లోకాలకు

విశాలాంధ్ర - గుంతకల్లు : ఆ చిన్నారి ఎంతో సంతోషంగా పుట్టినరోజు జరుపుకుంది. జరుపుకున్న పుట్టినరోజే ఆ చిన్నారిని మృత్యువు కబలిస్తుందని కలలో కూడా ఊహించలేదు. చిన్నారి పాఠశాల కెళ్ళి చిన్నారులతో కలిసి ఆడుకుంది. తన పుట్టినరోజు అంటూ మిఠాయిలు కూడా పంచిపెట్టింది.సాయంత్రం అయ్యేలోపు పాఠశాలలో చదువుకునే గదికి నిలిపిన బండ విరిగి ఆ చిన్నారి తలపై పడింది.ఈ ప్రమాదంలో కీర్తన ముక్కు నుంచి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని ఓల్డ్ గుంతకల్ శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎల్ కె జీ చదువుతున్న కీర్తన (4) పై తలపై బండ విరిగిపడి మృతి చెందినది. పాత గుంతకల్లుకు చెందిన రంగయ్య శిరీష దంపతులకు ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. పెద్ద కుమార్తె కీర్తన శ్రీవిద్య పాఠశాలలో ఎల్కేజీ చదువు తుంది. పుట్టినరోజు జరుపుకోవాలని ఎంతో ఆశగా పాఠశాలలో విద్యార్థులకు వెళ్లి మిఠాయిలు పంచి గంటలు గడవక ముందే మృత్యు ఒడిలోకి చేరుకుందని కుటుంబీకులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్తనాదాలు చేశారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ ప్రాణాలు పోయాయి, నా బిడ్డ ప్రాణాలు ఎవరు తెచ్చి ఇస్తారంటూ బోరున తల్లిదండ్రులు విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

బండల షెడ్లకు పర్మిషన్ ఎవరిచ్చారు..? గుంతకల్లు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. బండలు వేసుకుని వాటిపై రేకులు వేసి పిల్లల నుంచి వేలాది రూపాయలను ఫీజుల రూపంలో వసూలు చేస్తున్న పాఠశాలలకు పర్మిషన్ ఎవరిస్తున్నారో ఎందుకు ఇస్తున్నారు అర్థం కావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గుంతకల్లులో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలకు 60% పైగా ప్లే గ్రౌండ్లు లేకుండానే నిర్వహిస్తున్నారు. అభద్రత కలిగిన షెడ్లలో ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు ఇటువైపుతొంగి చూడడం లేదని సర్వత్ర విమర్శలు వేల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా అభద్రత కలిగిన ప్రైవేటు పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపు రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బండలతో నిర్వహించే ప్రైవేటు పాఠశాల రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా గుంతకల్ పట్టణంలో మండల షెడ్లతో నిర్వహించే ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. గుంతకల్లు పట్టణంలో గుర్తింపు రిజిస్ట్రేషన్ లేని పాఠశాలలు నిర్వహిస్తున్నప్పటికీ స్థానిక ఎంఈఓ జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవ దంలేదని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. విద్యార్థి సంఘాల నాయకులను ధర్నా విరమించుకోవాలని పోలీసులు కోరినా అలాగే ధర్నా చేయడంతో ఆందోళనకారులను పోలీసులు టూటౌన్ పోలీస్ స్టేషన్కు వాహనంలో తరలించారు.

ఈ క్రాప్ నమోదు పరిశీలన

విశాలాంధ్ర-ఉరవకొండ: 2023 ఖరీఫ్ సీజన్లో ఈక్రాప్ నమోదు లో భాగంగా సూపర్ చెక్ తనిఖీ చేసినట్లు విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య పేర్కొన్నారు ఈ సూపర్ చెక్ తనిఖీలో భాగంగా మండల పరిధిలోనే అంచనహాళ్ గ్రామానికి చెందిన లోకనాథ్ అనే రైతు పొలం సర్వే నంబర్ 76లో ఆరు ఎకరాల కంది పంటను సర్వేనెంబర్ 75 రాధమ్మ పొలంలో 8.25 ఎకరాలలో కంది పంటను, అదే గ్రామానికి చెందిన పి కిరణ్ కుమార్ అనే రైతు 4.25 ఎకరాలలో సాగుచేసిన వేరుశనగ పంటను సూపర్ చెక్ చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా ఇంకా ఎవరైనా ఈ క్రాప్ నమోదు చేసుకోకపోతే ఖచ్చితంగా ఈ క్రాప్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రసాద్,విఏఏ అశోక్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

కూలీ దండు మహా ప్రదర్శన

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాకే నాగరాజు

విశాలాంధ్ర-రాప్తాడు : ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల లో ఈనెల 25వ తేదీ నుండి జరగనున్న కూలీ దండు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాకే నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి బండారి శివ పిలుపునిచ్చారు. సందర్భంగా శుక్రవారం రాప్తాడులో కూలీ దండు పోస్టర్లను విడుదల చేశారు. అదేవిధంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జల్లి విల్సన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర పోతన్న, శ్రీరాములు, నారప్ప, రెడ్డప్ప, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల విజయభేరి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : రాయదుర్గం నియోజకవర్గం స్థాయిలో రాయదుర్గం- సోమలాపురం, పల్లేపల్లి లలో జరిగిన ఆటల పోటీల్లో డీ. హీరేహాళ్‌లోని ఎం జె పి ఏపీ బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల నుండి కబడ్డీ, యోగా ,కోకో, హైజంప్, జావలిన్ త్రో, షాట్ పుట్ డిస్కస్ త్రో, నందు అండర్ 14 అండర్ 17 విభాగములందు కీర్తన ,స్పందన, పౌర్ణమి, వైష్ణవి, ఉష ,స్పందన, తేజస్విని, శిరీష మధుశ్రీ, కీర్తన ,స్పందన, మధుశ్రీ శిరీష ,మధు శ్రీ, ఉష అను 15 మంది విద్యార్థినులు విజేతలుగా నిలించారు. జిల్లాస్థాయి పోటీలకు అర్హతగాంచి పాఠశాలను మండల, నియోజకవర్గ స్థాయిల్లో అగ్రస్థానంలో నిలిపిన సందర్భంగా స్థానిక మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది విజేతలకు తమ అభినందనలు తెలియజేశారు.

చంద్రబాబు తప్పు చేయలేదు

విశాలాంధ్ర - రాప్తాడు : టిడిపి అధినేత చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని ఆయన నిజాయితీని నిరూపించుకుంటారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆయనపై మోపిన అక్రమ కేసులు అన్నీ అబద్దాలేనని అవన్నీ తొలగి నిజాయితీగా బయటికి రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత ఆకాంక్షించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ లో ఉన్న మసీదులో ఆమె ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు వీటన్నింటినీ దాటుకొని కడిగిన ముత్యంలో బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యార్థులను పాఠశాలకు పంపితే పనులా...!

విశాలాంధ్ర - శింగనమల : శింగనమల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత హై స్కూల్ కు విద్యార్థులను పంపితే పిల్లలకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే పిల్లలతో పనులు చేయిస్తున్నారు. నాడు నేడు పనులలో భాగంగా హై స్కూల్ ముందర చెట్లు పూల మొక్కలు నాటారు. అందులో గడ్డి పెరిగింది, ఈ గడ్డిని కలుపు తీయడానికి కూలీలను పెట్టి తీయించాలి కానీ ఇక్కడ అందుకు విరుద్ధంగాపిల్లలతో పనులు చేయిస్తున్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ మహిళల దీక్ష

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్లో మాజీ ఎమ్మెల్యే , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంత రాయ చౌదరి నేతృత్వంలో మహిళలు దీక్ష చేపట్టారు. శుక్రవారం ఉదయం వందలాది మంది మహిళలు దీక్ష శిబిరంలో పాల్గొని సైకో ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలనపై మండిపడ్డారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మల్లికార్జున పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఉరవకొండ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఉరవకొండ పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎస్సి విభాగం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈరిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు కేశవ నాయక్, సాకే అనిల్ వీరాంజనేయులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 23,సెప్టెంబర్ 2023

అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, అంగన్వాడి వర్కర్స్ కి, హెల్పర్స్కు ఈఎస్ఐ, పిఎఫ్ గ్రాడ్యూటీ అమలు చేయాలని, ప్రతినెల 10వ తేదీ లోపు జీతాలు అందించాలని, 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఏ,డిఏ బిల్లులు చెల్లించాలని, నాణ్యమైన కోడిగుడ్లు, పాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని మూడు ప్రధాన కార్మిక సంఘాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సంపూర్ణమ్మ , ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, చంద్రకళ, సురేష్ పాల్గొన్నారు.

పంట పొలాలు,రోడ్లు ధ్వంసం...అడ్డుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - సోమందేపల్లి : మండల పరిధిలోని గుడిపల్లి కొండ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన క్వారీ వల్ల పంట పొలాలు, గ్రామము, రోడ్లు ధ్వంసం చేస్తున్నారని గ్రామస్తులు శుక్రవారం టిప్పర్లు క్వారీ వైపు వెళ్లకుండా అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. వారు తెలియజేసిన వివరాల మేరకు ఎస్ కే సి కంకర ఫ్యాక్టరీ యజమానులు ఇస్తారాజ్యాంగ వ్యవహరించడం వల్ల పంట పొలాలు నష్టపోవడమే కాకుండా కంకర తోలే టిప్పర్లు మితిమీరిన లోడువేసి రోడ్లపై రవాణా చేయడం వల్ల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం తార్ రోడ్డు ఏర్పాటు చేస్తే ఆ రోడ్డు ప్రస్తుతం మట్టిరోడ్డులా మారిపోయిందని, ఆ రోడ్డుపై మితిమీరిన లోడుతో అతివేగంగా వెళుతున్న టిప్పర్ల వల్ల రోడ్డుపై విపరీతమైన దుమ్ము, ధూళి రావడం వల్ల పాదాచార్లకు, వాహనదారులకు, రోడ్డు పక్కన ఉన్న ఇళ్లలోకి దుమ్ము ధూళి వెళ్తోందని, వాహన చోధకులు ప్రమాదాలకు గురవుతున్నారని, అదేవిధంగా రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులు క్వారీ యజమానిపై చర్యలు తీసుకొని గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అల్లం రమేష్, శ్రీనివాసులు, రంగనాథం, ఆంజనేయులు, వెంకటరమణ, ఏ.శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పగడ్బందీగా నిర్వహించండి

విశాలాంధ్ర-ధర్మవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పగటిబందిగా నిర్వహించి ప్రజలకు చక్కటి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మండల పరిధిలోని కునుతురు, పోతుకుంట, నిమ్మలకుంట గ్రామాలలో సందర్శించి, ఆరోగ్య సురక్ష కార్యక్రమం యొక్క సర్వే వివరాలను పర్యవేక్షించడం జరిగింది. నిమ్మలకుంట గ్రామంలో ఎంపీపీ ప్రభుత్వ స్కూలు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్డును, విలేజ్ హెల్త్ క్లినిక్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సురక్ష కార్యక్రమంలో నిర్లక్ష్యం విడనాడి సేవాభావముతో బాధ్యతతో విధులు నిర్వర్తించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ వాలంటీర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పంచాయతీ కార్యదర్శులు మురళి, సువర్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల పరిషత్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు విత్తనములు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధానమంత్రి అనుసూచిక జాతి అభ్యుదయ యోజన పథకం కింద సేంద్రీయ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయుచున్న శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన 1772 మంది షెడ్యూల్ కులమల రైతులకు విత్తనములు సేంద్రీయ వ్యవసాయమునకు అవసరమగు ఉపకారణములు అనగా డ్రమ్ములు, లింగకర్షక బుట్టలు, టార్పాలిన్ అనునవి పంపిణీ చేయడం జరిగిందని కార్యనిర్వాహక సంచాలకులు ఎస్సీ కార్పొరేషన్ అధికారి సారయ్య తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఎంపీడీవో సౌజన్యకుమారి, కార్యనిర్వాహణాధికారి శంకరయ్య జిల్లా అగ్రిగోల్డ్ చైర్మన్ రమణారెడ్డి మండల అగ్రిగోల్డ్ చైర్మన్ కేశవరెడ్డి మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉప అధ్యక్షులు, చిగిచెర్ల సర్పంచు రైతులు పాల్గొన్నారు.

నడక ఆరోగ్యానికి సంజీవిని లాంటిది..

విశాలాంధ్ర-ధర్మవరం: నడక ఆరోగ్యానికి సంజీవిని లాంటిదని ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకింగ్ క్లబ్ (డిసివిసి) హానర్ బుల్ ప్రెసిడెం ట్ పెద్దారెడ్డి, అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి జబీబుల్లా తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 6:10 నిమిషాలకు "వాక్ ఫర్ హెల్త్"అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి టి.శ్రీనివాసులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి ఇనాయత్ భాషా, కోశాధికారి ఓం ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుజిత్ కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేష్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ గా స్వర్ణలత

విశాలాంధ్ర-హిందూపురం: హిందూపురం తహసిల్దార్గా శుక్రవారం స్వర్ణలత బాధ్యతలు స్వీకరించారు. విశాలాంధ్రతో వారు మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు అందరికీ అందుబాటులో ఉంటూ న్యాయం చేస్తామని వారన్నారు.

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పోస్టు కార్డు ఉద్యమం

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత,నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఆయన వర్గీయులు పోస్టల్ కార్డు ఉద్యమంను శుక్రవారం చేపట్టారు. ఈ పోస్టు కార్డుఉద్యమం పోతుకుంట పంచాయతీ నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 'మండల కన్వీనర్ అరవింద్ రెడ్డి , చిలకం సూర్యనారాయణ రెడ్డి, రాప్తాటి రాము, గిరిధర్ ,మాజీ డీలర్ శ్రీనివాసులు జి.రామకృష్ణ డి.నారాయణస్వామి కే.పెద్దన్న ఏ .సూర్యనారాయణ బి.ఓబులేసు, గోట్లూరు నారాయణస్వామి, సుబ్బారావు పేట తలారి హేమ తేజ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

విధులను సమర్థవంతంగా నిర్వహించండి

ఎస్పీ , ఎస్వీ.మాధవ్ రెడ్డి...

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రతి ఒక్కరు విధులను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని, జిల్లా ఎస్పీ, ఎస్వీ మాధవ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్ విభాగంలో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐగా పదోన్నతి పొంది శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ చాంబర్లో ఎస్పీఎస్వీ మాధవ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బదిలీలలో భాగంగా ఇక్కడ విధులు నిర్వహించిన ఆర్ ఐ శ్రీశైలం రెడ్డి కడపకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏ ఆర్ ఆర్ ఐ, రాజశేఖర్ రెడ్డి ఎస్పీని కలిశారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి సూచించారు.

ఉచిత నృత్య శిక్షణ...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో గల మానస నృత్య కళా కేంద్రంలో అక్టోబర్ 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నెల రోజులు పాటు ఉచిత నృత్య శిక్షణ ఇస్తున్నట్లు మానస నృత్య కళా కేంద్రం అధ్యక్షులు నాట్య చార్యులు ఆర్. మానస తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నృత్య శిక్షణ పదిమందికి ఉపయోగపడాలనే ఉద్దేశంతోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ఉంటుందని,ఏ వయస్సు ఉన్నవారైన పాల్గొనవచ్చునని తెలిపారు. ఇటువంటి బంగారు అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9492004463 కు గాని 9059025636 సంప్రదించవచ్చునని తెలిపారు.

రైతుల ఈకేవైసీ పూర్తి చేయండి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని తాళ్ళకెర, మోరబాగల్ మరియు గుణే మోరబాగల్ రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులకు ఖరీఫ్ 2023 కు సంబంధించిన పంట నమోదు కార్యక్రమమును సెప్టెంబర్ 26వ తారీకు లోపల పూర్తి పూర్తిచేయాలని అగ్రికల్ అసిస్టెంట్లకు ఆదేశించారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని 30వ తేదీ లోగా ఈకేవైసీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, రైతు భరోసా కేంద్రంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు రుహీన, నరసింహమూర్తి, విద్య, వీఆర్ఏలు రైతులు పాల్గొనడం జరిగింది.

పంట దిగుబడి అంచనా...

విశాలాంధ్ర - అగళి : మండలములోని ఆకలితో పాటు రామాపురం, రాగినింగేనపల్లి గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ అధికారులు వేరుశనగ రాగి పంట దిగుబడిని అంచనా వేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దిగుబడి రాలేదని వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని మధూడి గ్రామములో పొలంబడి కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఖరీఫ్ సీజన్ కింద వివిధ పంటలు సాగుచేసిన రైతులు తప్పనిసరిగా ఈనెల 30 లోపు పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు చేయించుకుని రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి ఇన్పుట్ సబ్సిడీ కానీ ఇన్సూరెన్స్ కానీ వర్తించదన్నారు. కావున రైతులు తమ రైతు భరోసా కేంద్రం పరిధిలోని వ్యవసాయ క్షేత్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని తొగట వీధిలో గల శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయమునందు ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం పది నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రముఖ డాక్టర్లచే 91వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి), ఆలయ సంఘం అధ్యక్షులు బి.వెంకటరమణ, కార్యదర్శులు రాధాకృష్ణ, మామిళ్ళ అశ్వత్థ నారాయణ, బండి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కొరకు ఇటువంటి శిబిరాలు నడపడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రముఖ వైద్యులు వివేక్కుళ్ళ యప్ప-దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు- చిన్న పిల్లల వైద్యులు, డాక్టర్ సాయి స్వరూప్-జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ సుబ్రమణ్యం పూజారి- చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్. ఎం. నాగప్రసాద్ లచే వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నేటి శిబిర దాతగా కీర్తిశేషులు దాసరి ఓబులమ్మ , కీర్తిశేషులు దాసరి నారప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు ప్రమీల, దాసరి మంజునాథ్ అండ్ సన్స్ వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మూగజీవాలకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సూచించారు. శుక్రవారం కొత్త చెరువు లో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం అనంతరం కొత్తచెరువు టీడీపీ కళ్యాణమండపం సమీపంలో గల ఏరియా పశువైద్యశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రస్తుతం జరుగుతున్న వివిధ సేవలు గురించి కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో, వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు ,కోళ్లు తదితర వాటికి ఏలాంటి చికిత్సలు నిర్వహిస్తున్నారు. వ్యాధుల నివారణ చర్యలు తదితర విషయాలపై ఆరా తీశారు. పశు వైద్యశాలలోని వ్యాక్సినేషన్ స్టాక్, కేసుల నమోదు రిజిస్టర్, ల్యాబ్ పనితీరును కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు లాభదాయకమైన పశుపోషణ పద్ధతులపై అవగాహన కల్పించాలని సంక్రమింప వ్యాధుల నివారణ కొరకు ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డా.ఎన్.శుభదాస్, అసిస్టెంట్ డైరెక్టర్ డా.మల్లేష్ గౌడ్, డా. కృష్ణ చైతన్య వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.జి ఉదయ్ కుమార్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ,పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధి కోసం కృషి చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం నందు శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్ష పదవి చేపట్టిన జిఎం శేఖర్ కు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నియోజకవర్గంలోని ఐదు మండలాల బిజెపి కార్యకర్తలు,నాయకులు ఘనంగా సన్మానాన్ని ఏర్పాటు చేశారు. సన్మానం అనంతరం శేఖర్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా పోరాడదాం అని, అలాగే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా సమస్యలు తీర్చినప్పుడు ప్రజల మనతో కలిసి నడవడానికి ముందుకు వస్తారని, కావున ప్రతి మండలంలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించి పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద వ్యాస్ రామాంజనేయులు, కృష్ణమూర్తి, రవి, అమృత యాదవ్, ముత్యాలమ్మ, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతిగృహానికి కేటాయించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: బీసీ బాలికల వసతి గృహం కోసం బీసీ కాలనీలో ఖాళీగా ఉన్న ఎస్సీ వసతి గృహాన్ని వీరికి కేటాయించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు వినతిపత్రం అందజేసి కోరారు. ఇందుకు ఆయన స్పందించి వెంటనే బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ను భవనం దగ్గరికి వెళ్లి పరిశీలించమని సూచించారు. ఆ వసతి గృహాన్ని పరిశీలించి ఇందులో లేబర్ ఆఫీస్ ఒకటి మాత్రమే ఉన్నదని వాటిని మరొక చోటకు మార్చి ఈ బీసీ బాలికల వసతి గృహానికి వీటిని కేటాయించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సంబంధిత ఫైల్ ను తక్షణమే రెడీ చేసి తన వద్దకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సులోచన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ కుమార్, హరి, సిపిఎం పార్టీ నాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రభుత్వం కుట్రే

విశాలాంధ్ర-పుట్టపర్తి: చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రభుత్వం కుట్రపూరితంగా చేసిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు యువత, ఐ టి డి పి, టి ఎన్ ఎస్ ఎఫ్ వారి ఆధ్వర్యంలో పదో రోజు దీక్ష చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇసుక వ్యాపారం చేసి వేల కోట్లు సంపాదిస్తున్నాడు అన్నారు. పట్టణాల్లో ఒకటిప్పరు 50 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్ 5000 నుంచి 10000 ఉందన్నారు. సిమెంటు ధరలు పెంచి సామాన్యులు గృహాలు నిర్మించుకునే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో భారతి సిమెంట్ పైన ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మద్యం ధరలు పెంచి సంవత్సరానికి 12,000 కోట్లు సంపాదిస్తున్నాడు అన్నారు. విశాఖలో 10000 ఎకరాలు విజయసాయిరెడ్డి కొన్నాడని అక్కడకి రాజధాని మారిస్తే అధిక ధరలకు అమ్ముకోవచ్చని రాజధాని మారుస్తున్నారన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలకు నరకం చూపిస్తున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు జయప్రకాష్, తెలుగు యువత నాయకులు ఓబుల్ రెడ్డి, సుధీర్, మురళి, ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, శ్రీనివాసులు, గణేష్, ఎల్ఐసి నరసింహులు, అంబులెన్స్ రమేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

ఆధ్వర్యంలో వారి అనుచరులు, మండల కేంద్రంలో జనంతో మమేకమైపోస్ట్ కార్డుల ఉద్యమాన్ని అట్టహాసంగా చేపట్టారు. చంద్రబాబు నాయుడుకు జరిగిన అన్యాయని వివరిస్తూ లక్ష పోస్ట్ కార్డుల ద్వారా రాష్ట్ర పతి కి సమాచారం పంపనున్నట్లు అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మందితో కార్డులను వ్రాయించి రాష్ట్ర ప్రతి దృష్టికి తీసుకుపో తామని మండల వ్యాప్తంగా గ్రామాలకు వెళ్లి పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ నారాయణస్వామి, దేవేందర్ రెడ్డి, గణపర్తి లక్ష్మీనారాయణ,బాల భాస్కర్, జయ కృష్ణ ల్యాబ్ నారాయణస్వామి, పిసిరేవు రామాంజనేయులు, చంద్ర,పోతులయ్య లోకేష్,చలపతి, రామాంజి, రామ్మోహన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుడిబండ: మండల తెదేపా మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప

ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య త్వరలోనే ఆణిముత్యంలో ప్రజల్లోకి వస్తారని, సీఎం జగన్ కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి,జిల్లా తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, రిటైర్డ్ ఆర్డబ్ల్యూఎస్ఎఈ మల్లికార్జున, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షబ్బీర్, లాయర్ శివకుమార్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 10వ రోజు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్-ఛార్జ్ బికె.పార్థసారథి ఆధ్వర్యంలో తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి కమిటీ లతో జనసేన పార్టీ నాయకులతో కలసి సామూహిక నిరాహార దీక్షకొనసాగించారు.పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు టీడీపీ అదరదు బెదరదని,సంక్షోభాలు తెలుగుదేశం పార్టీకి కొత్తేమీ కాదని అన్నారు.ఇబ్బందులను ఎదుర్కొనే సత్తా తమ పార్టీ శ్రేణులకు ఉందని అన్నారు.'మా నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసి తాత్కాలికంగా రాక్షసానందం పొందొచ్చు త్వరలోనే తగిన మూల్యం చెల్లించకతప్పదు' అని వైసీపీ నాయకులను హెచ్చరించారు.ప్రభుత్వ కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని ప్రజలందరూ ఇప్పటికే నిర్ధారణకు వచ్చారని, దీని ప్రభావం ఏమిటో వైసీపీకి వచ్చే ఎన్నికల్లో తెలిసొస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ ను పునరుద్ధించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ను పునరుద్ధించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సానే రవీంద్ర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయులందరూ కూడా తమదైన రీతిలో నిరసన తెలియజేశారు. అనంతరం రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోనే ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తూ తీసుకువచ్చిన జిపిఎస్ ను వెంటనే ఉపసంహరించు కోవాలని తెలిపారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ది స్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వైయస్సార్సీపి ప్రభుత్వం పాత పెన్షన్ను పునరుద్ధరించకుండా ఉద్యోగులను మోసం చేస్తూ, జిపిఎస్ లు అమలు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఫ్యాప్టో పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎన్పికుంట : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ బిల్లుకు వ్యతిరేకంగా ఫ్యాప్టో పిలుపుమేరకు ఎస్టియు ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు శిరీష, షఫీ, ముషీర్ అహ్మద్ ,రిజ్వానుల్లా ఖాన్ ,వెంకటరమణారెడ్డి, సుదర్శన్ గోపాల్ ,రామ్మోహన్ ,లాలు సాబ్ ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెనుకొండ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోనే ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తూ తీసుకువచ్చిన జిపిఎస్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గోపాలు,వెంకటరమణ రఘునాథరావు, రఘునాథ్,రామాంజనేయులు,రుద్రేష్,వెంకటేశులు,పోతులయ్య, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ముదిగుబ్బ : మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల నందు ప్రభుత్వం తీసుకొని వచ్చిన జి పి ఎస్ మండల ఉపాధ్యాయులు, ఉద్యోగులు (గ్యారంటీ పెన్షన్ స్కీం) విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఫకృద్దీన్, రఫీ, గౌడ్, శ్రీనివాసులు,కుమార్,కుళ్లాయప్ప,అనుపమ,వాణి,శ్రీలక్ష్మి,నాగరాజు,సత్యనారాయణ,గంగరాజు,సబ్బీర్, గోపాల్, ప్రసాద్,బాబా, రంగనాథ్, పాల్గొన్నారు.